ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
మంగళవారం 23-12-2025 పేజీలు : 12

# అక్షయ పాత్ర సేవలు అనిర్వచనీయం



- రాష్ట్ర దేవాదాయ అటవి పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ
- ఎనుమాముల ప్రాంతంలో అక్షయ పాత్ర సెంట్రల్ హబ్‌లో అధునాతన యంత్రాలను ప్రారంభించిన మంత్రి
- ఆకలితో విద్యార్థులు చదువుకు దూరం కాకూడదన్న సంస్థ సేవలు భేష్
- దేశంలో 16 రాష్ట్రాలు 3 కేంద్రపాలిత ప్రాంతాల్లో అక్షయ పాత్ర సేవలు

**వరంగల్ సిటీ, డిసెంబర్22(ప్రజాజ్యోతి):** పేద విద్యార్థుల ఆకలి తీరుస్తున్న అక్షయ పాత్ర సేవలు అనిర్వచనీయం అని రాష్ట్ర దేవాదాయ అటవి పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అభిప్రాయపడ్డారు. నగర పరిధి 14వ డివిజన్ ఎనుమాముల ప్రాంతంలో ఇస్కాన్ అక్షయ పాత్ర ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమం (సిఎస్ఆర్) లో భాగం గా హెచ్డిబి సహకారంతో అధునాతనంగా ఏర్పాటు చేసిన వంటశాల యంత్రాలను సోమవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇస్కాన్ సేవా సంస్థ వారు ఎనుమాముల ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన కిచెన్ యంత్రాల ప్రారంభోత్సవానికి ఆహ్వానించడం జరిగిందని, ప్రపంచ వ్యాప్తంగా ఇస్కాన్ అంటే తెలియని వారు ఉండరని అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రతిష్ఠలు పొందిన ఆధ్యాత్మిక సామాజిక సేవా సంస్థ అని కృష్ణ చైతన్యాన్ని విశ్వ వ్యాప్తం చేయడానికి ఏర్పడిందని అన్నారు. అనేక విద్యా సంస్థలను సంస్థ నడుపుతుందని హరే కృష్ణ సంకీర్తన ఉచిత ప్రసాద వితరణ ఎంతో ప్రసిద్ధి చెందినదని, తెలుగు రాష్ట్రాల్లో వీరు నిర్మించిన ఆలయాలు ఎంతో ప్రతిష్ట పొందాయని అక్షయ పాత్ర ఫౌండేషన్ అనునది ఇస్కాన్ కు అనుబంధంగా పని చేస్తుందని ఈ సంస్థ బెంగుళూరు కేంద్రంగా ప్రారంభించబడి ఆకలి కారణంగా ఏ బిడ్డ చదువుకు మిగతా 8లో...

# రూ. 1.15 కోట్ల పెండింగ్ బిల్లుల సెగ

## నెక్కొండ పల్లెల్లో 'నిధుల' సంక్షోభం

- కార్యదర్శుల సొంత ఖర్చులు.. ప్రత్యేక గ్రాంట్ ఇస్తేనే పల్లె ప్రగతి
- కోతులు, కుక్కల బెడదతో బెంబేలెత్తుతున్న గ్రామాలు.. అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ
- రెండేళ్లుగా అందని బకాయిలు: నూతన సర్పంచ్‌ల ముందు సవాళ్ల పర్వం




**నెక్కొండ, ప్రజాజ్యోతి:** నెక్కొండ మండలంలోని 39 గ్రామ పంచాయతీల్లో కొత్త పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టిన వేళ, సంతోషం కంటే ఆర్థిక భారమే ఎక్కువగా కనిపిస్తోంది. గత రెండేళ్లుగా గ్రామ పంచాయతీ కార్యదర్శులు తమ సొంత నిధులతో చేసిన పనులకు సంబంధించి సుమారు రూ. 1.15 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ బకాయిలు విడుదల కాకపోవడంతో అటు కార్యదర్శులు, ఇటు కొత్తగా బాధ్యతలు చేపట్టిన సర్పంచ్‌లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. **సర్పంచ్‌ల ముందు కొండంత సమస్యలు:** ప్రస్తుతం గ్రామాల్లో నిధుల కొరత ఒకెత్తయితే, క్షేత్రస్థాయిలో పెరిగిపోతున్న సమస్యలు సర్పంచ్‌లకు సవాలుగా మారాయి. ముఖ్యంగా గ్రామాల్లో కోతులు, పిచ్చి కుక్కల బెడద విపరీతంగా పెరిగిపోయింది. వీటిని అరికట్టేందుకు తగిన చర్యలు చేపట్టాలని ప్రజల నుండి ఒత్తిడి వస్తున్నప్పటికీ, పంచాయతీ ఖాతాల్లో చిల్లిగవ్వ లేకపోవడంతో సర్పంచ్‌లు నిస్సహాయ స్థితిలో ఉన్నారు. మరోవైపు, గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. మురుగు కాలువలు పూడిక తీయక పోవడంతో మురికినీరు రోడ్లపైకి చేరుతోంది. డ్రైనేజీ పనులు పూర్తి చేయకపోతే అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. **కార్యదర్శుల ఇబ్బందులు – నిలిచిన అభివృద్ధి:** పారిశుద్ధ్యం, వీధి దీపాలు, తాగునీటి సరఫరా వంటి కనీస అవసరాల కోసం గతంలో కార్యదర్శులు అప్పులు చేసి పనులు పూర్తి చేశారు.

మిగతా 3లో...



## తప్పుడు కేసు నమోదు చేసినందుకు ఎసిపి, సిఐ, ఎస్సైల సస్పెన్షన్

**వరంగల్ సిటీ, డిసెంబర్ 22(ప్రజాజ్యోతి):** తప్పుడు కేసు నమోదు చేసిన ఘటనలో భాగంగా ఒక ఎసిపి, సిఐ, ఎస్సైలను సస్పెండ్ చేస్తూ డీజీపీ కీలక నిర్ణయం తీసుకున్నారు. వరంగల్ కమిషనరేట్ లో గతంలో వరంగల్ ఏసీపీ గా విధులు నిర్వహించిన నందిరాం నాయక్ తో పాటు ప్రస్తుతం సిసిఎస్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న తుమ్మ గోపి, ఎస్ఐ విఠల్ ను సస్పెండ్ మిగతా 7లో...

# కొలువుదీరిన కొత్త పాలకవర్గాలు-నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన సర్పంచులు

**సంగెం,డిసెంబర్22(ప్రజాజ్యోతి):** గ్రామ పంచాయతీ పాలన బాధ్యతల నుంచి స్పెషల్ ఆఫీసర్లు తప్పుకున్నారు.గ్రామ పంచాయితీ స్థానిక సంస్థల్లో ఇటీవల విజయం సాధించిన పంచాయితీ పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టాయి.సోమవారం రోజున మండలంలోని 33 గ్రామ పంచాయతీల్లో కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి.2024 జనవరి 30వ తేదీన నాటి పంచాయతీ పాలకవర్గాల గడువు ముగియడంతోఆస్థానంలోరాష్ట్రప్రభుత్వం గ్రామ పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్ల బాధ్యతను అప్పగించింది.దీంతో 2 ఫిబ్రవరి 2024న గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్లుగా ఆయా శాఖలకు చెందిన గెజిటెడ్ ఆఫీసర్లు బాధ్యతలు చేపట్టారు.దాదాపు రెండేళ్ల పాటు పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగింది.ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల అనంతరం ఎట్టకేలకు సోమవారం నూతనంగా ఎన్నికైన పాలకవర్గాలు బాధ్యతలు స్వీకరించారు.సంగెం గ్రామ పంచాయితిలో పేర్ల లలిత-రమెష్(బిఅరెస్)బాధ్యతలు స్వీకరించగా,చింతలపల్లిలో బొమ్మ పావని-యుగేందర్,కృష్ణానగర్ లో గోపతి రవలి-రవి,తిమ్మాపురంలో వేల్పుల రాజు,గాంధీనగర్ లో కోడూరి శ్రీనివాసరావు,తీగరాజుపల్లి కార్జుగుత్త గోపాల్,సోమ్లాతండాలో చినా మోహన్,కొత్తగూడెంలో గాలి చేరాలు,గవిచర్లలో సదయ్య,రామచంద్రపురంలో పులి రమేష్,లోహితలో నగేష్,షాపురంలో రమ రవి,పెద్దతండాలో రవీంద్రనాయక్ దంపతులు,గుంటూరుపల్లిలో శ్రీకాంత్,కాపులకనపర్తిలో



చంద్రమౌళి,వెంకటాపురంలోశ్రీనివాస్,కాట్రపల్లిలోశ్రావణి,కుంట పల్లిలో సువర్ణ,బిక్కోజినాయక్ తండాలో లక్ష్మణ్,ఎలాగూర్ స్టేషన్ లో జిజుల శ్రావణి,నర్సనగర్ రమేష్,రంగంపేట శేశాద్రి,నల్లబెల్లి వీరేశం,బాలునాయక్ తండా నర్సింహస్వామీ,నార్లవాయి అనిల్ మొండ్రాయి గూడా స్వరూప,ముమ్మిడివరం విరస్వామీ,గొల్లపల్లి స్వామీ,పల్లరిగూడ గుగులోత్ సరోజన సమ్మయ్య,వీఆర్ ఎన్ తండా వెన్నెల,పోచమ్మతండా నర్సింహ,ఆశాలపల్లి మల్లమ్మ,వారి గ్రామ పంచాయితీలో పంచాయితీ కార్యదర్శులు ప్రమాణ స్వీకారం చేయించి శుభాకాంక్షలు తెలిపి గ్రామ అభివృద్ధికి పాటుపడలని కోరారు.వీరందరికి గ్రామ ప్రజలు యువత ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చం అందజేసి శాలువలతో సన్మానం చేశారు.

# విజ్ డమ్ ప్రీస్కూల్ లో ఘనంగా జరిగిన వెజిటేబుల్స్ అండ్ ఫ్రూట్స్ డే వేడుకలు

**నర్సంపేట డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):** విజ్ డమ్ ప్రీస్కూల్లో వెజిటేబుల్స్ అండ్ ఫ్రూట్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో చిన్నారులు రకరకాల కూరగాయలు, ఆకుకూరలు, దుంపలు, వివిధ రకాల ఫలాలను తీసుకొని వచ్చి వాటి ప్రాధాన్యతను వివరించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఫహీం సుల్తానా తెలిపారు.వివిధ రకాల కాయగూరలు, ఆకుకూరల్లో లభించే విటమిన్ లను,వాటి ఉపయోగాలను చిన్నారులు మనోహరంగా వివరించడం జరిగింది. పోషకాహార లోపాల వలన కలిగే వ్యాధులను సైతం వారు వివరించడం జరిగింది. చిన్నారులు కాయగూరలు, ఆకుకూరలు, ఫలాలను ధరించి రకరకాల కూరగాయలు, ఫలాలవలే అందంగా అలంకరించుకొని ప్రదర్శించిన వేషాధారణ పలువురిని ఆకర్షించడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ ఫహీం సుల్తానా మాట్లాడుతూ ప్రతిరోజు మన భోజనంలో ఏదో ఒక ఫలాన్ని విధిగా తీసుకోవాలని తద్వారా శారీరకంగా మనం ఆరోగ్యకరంగా ఉంటామని, ఎటువంటి వ్యాధులు మన దరి చేరవని వారు తెలిపారు. చిన్నారులు కంటి చూపు కోసం విధిగా ఆకుకూరలు, క్యారెట్ తదితర ఆహార పదార్థాలను తీసుకోవాలని తద్వారా కంటిచూపుతోపాటు, రక్తహీనతను నివారించవచ్చని వారు తెలిపారు. ఇన్చార్జి హారిక మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వారంలో కనీసం మూడు సార్లు గుడ్డును ఆహారంగా తీసుకోవాలని తెలిపారు. ప్రతిరోజు పాలను త్రాగాలని, పిల్లలకు పాలు సంపూర్ణ ఆహారమని వారు తెలిపారు. పాఠశాల డైరెక్టర్ జావేద్ మాట్లాడుతూ మనం తినే



భోజనంతోపాటు ప్రతిరోజు ఏదో ఒక ఫలాన్ని తీసుకోవడం వలన మనం చురుకుగా ఉండగలమని తెలిపారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా అన్ని రకాల ఆకుకూరలు, కూరగాయలు, ఫలాలు, పప్పుదినుసులను తీసుకోవాలని తద్వారా శరీరానికి అవసరమగు అన్ని విటమిన్లు, మినరల్స్ పోషకాహారాలు సమాన స్థాయిలో లభ్యమవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జహంగీర్, డైరెక్టర్ జావేద్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తానా, ఇన్చార్జి హారిక, హై స్కూల్ అకాడమిక్ ఇంచార్జ్ నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ఉపాధ్యాయులు శ్రీలత, భద్రయ్య, దివ్య, సరితా రాణి, మాధవి, రాధిక, స్వాతి, అఖిల, సౌజన్య, రవళి, సుజాత, రజనీకుమారి, కళ్యాణి లతోపాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యాభిమానులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గురుకుల డిగ్రీ కళాశాలలో క్రిస్మస్ ముందస్తు వేడుకలు



**వరంగల్ సిటీ, డిసెంబర్ 22(ప్రజాజ్యోతి):** నగరంలోని రంగశాయిపేటలో గల వరంగల్ తూర్పు సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రి కళాశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రాంగణం క్రిస్మస్ అలంకరణ చేశారు. విద్యార్థులు క్రిస్మస్ కేరల్స్, నృత్యాలు, నాటికల ద్వారా క్రిస్మస్ సందేశాన్ని అందించారు. సాంస్కృతిక కార్యక్రమాలను ఆనందోత్సాలతో జరుపుకుంటూ అధ్యాపకుల చేతులమీదుగా కేక్ కట్ చేసి పంచుకున్నారు. విద్యార్థుల్లో మానవతా విలువలు పెంపొందించడమే ఇటువంటి వేడుకల లక్ష్యమని ప్రిన్సిపాల్ డా. వి రాధిక పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, అధ్యాపకులు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు..

# పాపయ్యపల్లి నూతన సర్పంచ్ గా తూడి సుఖేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం

**వెంకటాపూర్/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాపయ్యపల్లి గ్రామ సర్పంచ్ గా తూడి సుఖేందర్ రెడ్డి ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందగా సోమవారం ప్రత్యేక అధికారి లక్ష్మీ పదవీ ప్రమాణ స్వీకారం చేపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తూడి సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో గ్రామ సర్పంచ్ గా గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ అభివృద్ధిలో ముందుండి గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మూడెడ్ల రాజేందర్,వార్డు సభ్యులు, మాజీ ఎంపిటిసి గోపు స్వప్న వాసుదేవ రెడ్డి,పిఏసిఎస్ మాజీ చైర్మన్ మాడుగుల రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మైస ప్రభాకర్,సూత్రపు కర్ణాకర్,సీనియర్ నాయకులు బోడ రాములు,మేకల రవి,ధరం సోత్ మోతిలాల్, లావుద్య సమ్ములు,మాడుగుల భాస్కర్ గ్రామ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.




# ఇన్సూరెన్స్ రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడుల నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాం

- **లియాఫీ 1964 పోరాట ఫలితంగానే ఇన్సూరెన్స్ పై జిఎస్టి రద్దు**
- **ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకుందాం**

**వరంగల్ సిటీ, డిసెంబర్ 22(ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం భారతదేశ భీమా రంగంలో ప్రస్తుతం ఉన్న విదేశీ పెట్టుబడుల పరిమితిని 100 శాతానికి పెంపు నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏజెంట్ల అసోసియేషన్ నాయకులు తెలిపారు. సోమవారం వరంగల్ 2 బ్రాంచి వద్ద యూనియన్ బ్రాంచి ఇంచార్జీ అధ్యక్షులు ఆకుల కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఏజెంట్ల సమావేశంలో లియాఫీ 1964 యూనియన్ డివిజన్ రెసిడెంట్ సెక్రటరీ పబ్బ రాజా శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. భీమా రంగంలోకి విదేశీ సంస్థలు రావడం వల్ల మన సంపదను విదేశాలు కొల్లగొట్టుకుపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ నిర్ణయంతో దేశీయ బీమా సంస్థలు దెబ్బ తినడమే కాకుండా సామాన్య ప్రజలు పొదుపు మొత్తాలకు రక్షణ కరువు అవుతుందన్నారు. అదేవిధంగా తమ అసోసియేషన్ లియాఫీ 1964 ఆధ్వర్యంలో హక్కులను కాపాడుకునేందుకు, ఏజెంట్ల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేశామని గుర్తు చేశారు. అనేకసార్లు జిఎస్టి రద్దుకే ఢిల్లీలో ధర్నాలు చేశామని తమ యూనియన్ లియాఫీ పోరాటాల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ జీఎస్టీ రద్దు చేసింది అన్నారు. అందరం కలిసికట్టుగా ఉండి యూనియన్ ను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. సంఘంగా కలిసి పోరాటం చేస్తేనే మన హక్కులను సాధించుకుంటామని తెలిపారు. భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య (1964) వరంగల్ 2 శాఖ ప్రధాన కార్యదర్శి తండ అశోక్ , డివిజన్ సలహాదారుడు గన్నోజు శ్రీనివాస చారి, బ్రాంచి సలహాదారుడు మల్లాడి రాజీరెడ్డి, డివిజన్ కార్యవర్గ సభ్యుడు వర్నే తిరుపతి, బ్రాంచి రెసిడెంట్ సెక్రటేరి తిరుపతి రెడ్డి, నాయకులు వంగల వీరస్వామి, నల్లం యాకయ్య, బిక్షపతి, రఘునా రెడ్డి, ఆవునూరి కుమారస్వామి, దురిశెట్టి సంతోష్, సురేందర్, చెల్పురి శ్రీను, కూర్ణ వెంకటేశ్వర్లు, డోలి కోటేశ్వర, సతీష్, రవీందర్, రాజేందర్, సంపత్, మహిళా నాయకురాలు ప్రతిమ తదితరులు పాల్గొన్నారు.



## గాదె ఇన్నయ్య అరెస్టు అప్రజాస్వామికం

**సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్**

**టేకుమట్ల డిసెంబర్22(ప్రజాజ్యోతిన్యూస్:** తెలంగాణఉద్యమకారుడుగాదె ఇన్నయ్యనుఅరెస్టుచేయడంఅప్రజాస్వామికమని సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ భూపాలపల్లి జయశంకర్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారు. ఆదివారం జనగామ జిల్లా జఫర్గఢ్ మండలంలో ఎన్ఐఏ పోలీసులు గాదె ఇన్నయ్యను అరెస్టు చేయడం,ఆయనపై అక్రమకేసులుపెట్టడాన్ని సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతోమావోయిస్టులనుభౌతికంగానిర్మూలిస్తుందని,మావోయిస్టులుచర్చలకుసిద్ధపడినప్పటికీ ప్రభుత్వం సానుకూలంగా లేదని, ఆపరేషన్ కగార్ ను వ్యతిరేకిస్తున్నమేధావులపై,ప్రజాస్వామిక వాదులపై కక్షపూరిత వేధింపులకు ప్రభుత్వం పాల్పడుతుందని ఆయనవిమర్శించారు. అందులో భాగంగానే గాదె ఇన్నయ్యపై కేసులుబనాయించారని,వెంటనే కేసులను ఉపసంహరించుకొని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## ఎడపల్లి నూతన సర్పంచ్ గా మోతే నీలారాణి సాంబయ్య ప్రమాణ స్వీకారం

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఎడపల్లి గ్రామ సర్పంచిగా మోతే నీలారాణి సాంబయ్య ఇటీవల ఎన్నికల్లో గెలుపొందగా సోమవారం రోజున ప్రత్యేక అధికారి సుప్రజ వారిచే పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో గ్రామ సర్పంచిగా గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో ముందుండి గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ గోగుల రాజమద్దులకృష్ణ,వార్డ్ సభ్యులు కన్నూరి పద్మ రవి, చేకుర్తి శేఖర్, మోతే నాగమణి సమ్మయ్య, కుమ్మరి దుర్గభవాని, కుమ్మరి రాజమణి ఉపేందర్, కుమ్మరి రజిని కుమార్, సోన్నారి శ్యామ్ సుందర్ మరియు గ్రామ కార్యదర్శి మహేష్, తదితరులు ఉన్నారు.

## నూతన సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారం

ప్రజా జ్యోతి న్యూస్/నర్మెట: మండల కేంద్రంలోని బొమ్మకూరు గ్రామంలో ప్రథమ పౌరురాలు ప్రమాణ స్వీకారం అధికారుల మధ్య జరిగింది. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ మాలోత్ బుజ్జమ్మ చందర్ ఉప సర్పంచ్ గా ఆంగోత్ శ్రావణ్ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన సర్పంచ్‌లకు, ఉప సర్పంచ్ వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సెక్రెటరీ సుజాత వార్డు మెంబర్లు మాలోత్ సందీప్, మాలోతు మంగ్లి, గుగులోతు శిరీష, ఆంగోతు సునీత మా లోతు లక్ష్మి, ఆంగోత్ నరసింహ, మూడావత్ శిరీష ప్రమాణ స్వీకారం చేశారు.





# రూ. 1.15 కోట్ల పెండింగ్ బిల్లుల సెగ

## నెక్కొండ పల్లెల్లో 'నిధుల' సంక్షోభం

**-కార్యదర్శుల సొంత ఖర్చులు.. ప్రత్యేక గ్రాంట్ ఇస్తేనే పల్లె ప్రగతి**

**-కోతులు, కుక్కల బెడదతో బెంబేలెత్తుతున్న గ్రామాలు.. అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ**

**-రెండేళ్లుగా అందని బకాయిలు: నూతన సర్పంచ్‌ల ముందు సవాళ్ల పర్వం**




**నెక్కొండ, ప్రజాజ్యోతి:**

నెక్కొండ మండలంలోని 39 గ్రామ పంచాయతీల్లో కొత్త పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టిన వేళ, సంతోషం కంటే ఆర్థిక భారమే ఎక్కువగా కనిపిస్తోంది. గత రెండేళ్లుగా గ్రామ పంచాయతీ కార్యదర్శులు తమ సొంత నిధులతో చేసిన పనులకు సంబంధించి సుమారు రూ. 1.15 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ బకాయిలు విడుదల కాకపోవడంతో అటు కార్యదర్శులు, ఇటు కొత్తగా బాధ్యతలు చేపట్టిన సర్పంచ్‌లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. **సర్పంచ్‌ల ముందు కొండంత సమస్యలు:** ప్రస్తుతం గ్రామాల్లో నిధుల కొరత ఒకెత్తయితే, క్షేత్రస్థాయిలో పెరిగిపోతున్న సమస్యలు సర్పంచ్‌లకు సవాలుగా మారాయి. ముఖ్యంగా గ్రామాల్లో కోతులు, పిచ్చి కుక్కల బెడద విపరీతంగా పెరిగిపోయింది. వీటిని అరికట్టేందుకు తగిన చర్యలు చేపట్టాలని ప్రజల నుండి ఒత్తిడి వస్తున్నప్పటికీ, పంచాయతీ ఖాతాల్లో చిల్లిగవ్వ లేకపోవడంతో సర్పంచ్‌లు నిస్సహాయ స్థితిలో ఉన్నారు. మరోవైపు, గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. మురుగు కాలువలు పూడిక తీయక పోవడంతో మురికినీరు రోడ్లపైకి చేరుతోంది. డ్రైనేజీ పనులు పూర్తి చేయకపోతే అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. **కార్యదర్శుల ఇబ్బందులు - నిలిచిన అభివృద్ధి:** పారిశుద్ధ్యం, వీధి దీపాలు, తాగునీటి సరఫరా వంటి కనీస అవసరాల కోసం గతంలో కార్యదర్శులు అప్పులు చేసి పనులు పూర్తి చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ రూ. 1.15 కోట్ల బకాయిలను క్లియర్ చేయడమే కాకుండా, అదనంగా ప్రత్యేక గ్రాంట్ కేటాయించాలని డిమాండ్ వినిపిస్తోంది. పాత బిల్లులు చెల్లించకుండా, కొత్తగా కోతుల నియంత్రణ లేదా డ్రైనేజీ మరమ్మతుల వంటి పనులు చేపట్టడం సర్పంచ్‌లకు తలకు మించిన భారంగా మారింది. **బాధ్యతతో కూడిన పాలన అందేనా:** డ్రైనేజీల క్లీనింగ్, బ్లీచింగ్ పౌడర్ చల్లడం మరియు కుక్కల బెడద నివారణ వంటి పనులకు తక్షణమే నిధులు అవసరం. పంచాయతీ ఖాతాలు ఖాళీగా ఉండటంతో, బాధ్యతలు చేపట్టిన తొలి రోజే సర్పంచ్‌లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. "గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం, కానీ నిధుల కొరత పనులకు అడ్డంకిగా మారింది" అని ప్రజాప్రతినిధులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని పాత బిల్లులను క్లియర్ చేసి, అదనపు నిధులు కేటాయిస్తేనే నెక్కొండ మండలంలోని పల్లెలు ఆదర్శవంతంగా తీర్చిదిద్దబడతాయి. పారదర్శకతతో కూడిన పాలన అందించేందుకు సిద్ధంగా ఉన్న నూతన పాలకవర్గాలకు ప్రభుత్వ చేయూత ఇప్పుడు అత్యంత కీలకం.

## ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పై కేసీఆర్ చేసిన వాక్యాలను ఖండిస్తున్నాం

**నియోజకవర్గ ఇన్చార్జి ఆడపు నర్సింగరావు**



**నర్సంపేట డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):** నర్సంపేట తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పైన కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను నర్సంపేట నియోజకవర్గం తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ సమావేశంలో నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి అడుప నర్సింగరావు మాట్లాడుతూ. కేసీఆర్ నువ్వు చేసిన తుగ్లక్ పాలనను తెలంగాణ ప్రజలు విసిగిపోయి నిన్ను ఇంట్లో కూర్చోబెట్టినా కూడా మీ అహంకారం ఇంకా తగ్గలేదు. చంద్రబాబు నాయుడు పేరు తలవకపోతే నీకు మనుగడ లేదు, ఆయన పేరు తలవకపోతే నీకు నిద్ర పట్టదు, నీ స్థాయికి అలాంటి గొప్ప వ్యక్తిని విమర్శించే స్థాయి కాదని ఆలోచించుకోవాలని అన్నారు. ఆయనకు ఎప్పుడు ఏం చేయాలో తెలియదా, నువ్వు నీ పిచ్చి ఆనందం కాకపోతే కేవలం కాళేశ్వరం అనే ఒక ప్రాజెక్టుతో తెలంగాణ రాష్ట్ర మొత్తాన్ని దోచినవని ప్రత్యేకంగా ఎవరికైనా చెప్పాలా. నోరు అదుపులో పెట్టుకోకపోతే, ఇప్పుడొచ్చిన కనీస సీట్లు కూడా రావని, తెలుగుదేశం పార్టీ నర్సంపేట నియోజకవర్గం తరపున హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు కొక్కుజంపయ్య, కొత్త వెంకట నాగ సురేశ్, నాయిని కుమార్ అన్నం ప్రకాష్, కోదాటి దేవేందర్ రావు, పంచమర్తి రామారావు, తోట వెంకన్న, మండల సదానందం, అల్లాడి వెంకట నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సన్ రైజర్స్ హై స్కూల్లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**

ములుగు జిల్లా కేంద్రంలోని సన్ రైజర్స్ హైస్కూల్ లో కరస్పాండెంట్, ప్రిన్సిపల్ పెట్టెం రాజు ఆధ్వర్యంలో సోమవారం జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు మున్సిపల్ కమీషనర్ సంపత్ హాజరై మ్యాథ్స్ ఫెస్ట్ లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు గణిత శాస్త్ర ప్రదర్శనలు తిలకించి ఎంత గానో ఆనందించారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. విద్యార్థి జీవితంలో గణితం గొప్ప సాధనంగా ఉంటూ నిత్య జీవితంలో ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. తదుపరి కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయుడు గొట్టి ముక్కల రాకేశ్ కుమార్, లింగాల పూర్ణ చందర్, జి. సుమలత, బి. లావణ్య, డి. భవానిలను ఘనంగా శాలువాలతో సన్మానించారు, ఈ కార్య క్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బల్గూరి జనార్దన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రాయపర్తి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

## గ్రామ నూతన సర్పంచ్ గారే సయేంద్ర బిక్షపతి

**రాయపర్తి డిసెంబర్ 22 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కేంద్రంలోని గ్రామపంచాయతీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి తీర్చిదిద్దుతానని తన మీద నమ్మకంతో తనను సర్పంచిగా భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలందరి రుణాన్ని తీసుకుంటానని అన్నారు. సోమవారం రాయపర్తి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో వేదమంత్రోచ్చారణల మధ్య మొదటి విడతల్లో సర్పంచిగా ఎన్నికైన గారి స్వయేంద్ర బిక్షపతి అధికారికంగా బాధ్యతలను స్వీకరించారు. ఆమెతోపాటు గ్రామపంచాయతీ పాలకవర్గం కూడా బాధ్యతలు స్వీకరించడం జరిగింది. సందర్భంగా మాట్లాడుతూ తాను పార్టీలకతీతంగా స్వతంత్ర అభ్యర్థిగా ఒక 105 యొక్క ఓట్ల మెజారిటీతో ప్రజలందరి ఆశీస్సులతో నేడు గ్రామపంచాయతీ సర్పంచిగా ఎన్నికైనని తన మీద నమ్మకంతో ప్రజలు ఓటు వేసి గెలిపించినందుకు వారికి కృతజ్ఞత అభివందనాలు తెలుపుకుంటున్నానని అన్నారు. గ్రామంలో ఎవరికీ ఎలాంటి సమస్యలు వచ్చినా తాను ముందుండి తనను నమ్మిన ప్రజలకు



న్యాయం చేయడమే తన లక్ష్యంగా భావిస్తున్నానని ఆమె అన్నారు. గ్రామంలోకి అన్ని రకాల అభివృద్ధి పనులను తీసుకురావడానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం స్పెషల్ ఆఫీసర్ తాసిల్దార్ వినోద్ కరోబార్ రామచంద్రయా గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జల్లి సర్పంచ్ యాట సుధాకర్ కి శుభాకాంక్షలు తెలిపిన గ్రామ సిబ్బంది కారోబార్

**చెన్నారావుపేట డిసెంబర్ 22 ( ప్రజా జ్యోతి):** జల్లి సర్పంచ్ ఆట సుధాకర్ కి శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామ సిబ్బంది దొంతరబోయిన రాజేందర్ కాలపాక కృష్ణ సౌరపు తిరుపతి జిల్లా యాకమ్మమండల ఇన్చార్జి మంజిలాల్ రెండు సంవత్సరాల నుండి మా యొక్క కష్టాలు గ్రామానికి చేసిన సేవలు గుర్తించి బిఆర్ఎస్ ఎలక్షన్ కన్వీనర్ జక్కా అశోక్ యాదవ్ ఈరోజు సభలో ఊరు పరిశుభ్రంగా ఉండాలన్న వీధిలైట్లు నల్లాలు గ్రామ పరిశుభ్రత బాగుండాలన్న దానికి ప్రాధాన్యం ముందుగా గ్రామ సిబ్బంది చేతుల్లో ఉంటుంది వారి సేవలు మరువలేనిధి అంటు కొని ఆడుతూ మేం పడిన ఒత్తిడి గురించి మాట్లాడుతుంటే మేము చేసిన సేవ భావం ప్రజలలో



మరోసారి గుర్తించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాట సుధాకర్ ఉపసర్పంచ్ మెరుగు బాబు వాడు సభ్యులు అంబాల బిక్షపతి పోలిశెట్టి అశ్విని చట్టబోయిన రఘుపతి చాగంటి రామా నూనె స్వామి గంధం లావణ్య కొర్ర సువాలి బోడ మోతిలాల్ చీకటి శిరీష వీరి ప్రమాణ స్వీకారంలో సంఘాల పెద్ద మనుషులు గ్రామ ప్రజలు మహిళలు సంఘం కన్నుల పండుగ ప్రమాణస్వీకరణకు హాజరైన అక్కాచెల్లెళ్లకు పేరుపేరునా అభినందలు తెలిపిన సిబ్బంది.

# చెన్నాపూర్ గ్రామంలో సర్పంచ్ పల్లెబోయిన బిక్షపతి పదవి ప్రమాణ స్వీకరణ మహోత్సవం



**ప్రజా జ్యోతి రేగొండ డిసెంబర్ 22:** చెన్నాపూర్ గ్రామంలో సర్పంచ్ పదవి ప్రమాణ స్వీకరణ మహోత్సవ కార్యక్రమం గ్రామ ప్రజల సమక్షంలో కన్నుల పండుగ ముగిసింది. గ్రామ సర్పంచిగా పల్లెబోయిన బిక్షపతి గారితో అధికారులు పదవి ప్రమాణ స్వీకరణ చేయించి శాలువాతో సన్మానించారు. అనంతరం సర్పంచ్ను వేద పండితులు గ్రామ పెద్దలు ఆశీర్వచనాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఉప సర్పంచ్ గా తోట సారంగపాణి వార్డు సభ్యులతో పదవి ప్రమాణ స్వీకరణ చేయించారు అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి పాలకవర్గం అంతా సమిష్టి కృషి చేస్తామని చెన్నాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేలా అందర్నీ కలుపుకొని ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. అలాగే కుల మతాల కులమతాలకు పార్టీలకు అతీతంగా గ్రామాన్ని సమూలంగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో ఎందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పెట్టుకున్నామని నీకు అందరు సహకారం అందించాలని కోరారు అలాగే తనకు సహకరించిన గ్రామ ప్రజానీకానికి యువతకు మహిళలకు గ్రామ పెద్దలు అధికారులు మీడియా సోదరులు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అల్లే లలిత ఒకటో వార్డు వేల్పుగొండ రవి రెండవ వార్డు పల్లబోయిన రాజేందర్ మూడవ వార్డు చేలిక.జమున నాలుగో వార్డ్ బండారి మమత 5వ వార్డు కొడిమాల సాంబయ్యఏడో వార్డు. లోకల బోయిన. లావణ్య 8వ వార్డు . ఈ కార్యక్రమంలో ఏవో జీ సారయ్య పంచాయతీ కార్యదర్శి నల్లెల సురేందర్. చెన్నాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు అల్లే దేవేందర్ మాజీ జెడ్పిటిసి సాయిని విజయ ముత్యం గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు యూత్ నాయకులు అందరు పాల్గొన్నారు.

# బిట్స్ హైస్కూల్ లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

## విద్యార్థులు గణిత శాస్త్రవేత్తలుగా ఎదగాలి

## ప్రిన్సిపాల్ జి.కవిత






**ములుగు,డిసెంబర్22 (ప్రజాజ్యోతి):** జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని బిట్స్ హై స్కూల్ లో సోమవారం గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు రామానుజన్ సంఖ్య, కూడికలు,తీసివేతలు,గణిత చార్టులను ప్రదర్శించారుఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గిరిగాని కవిత మాట్లాడుతూ.. గణిత మేధావి రామానుజన్ నేటితరానికి ఆదర్శమని కొనియాడారు.పిల్లలు గణిత మేధావులుగా,శాస్త్ర వేత్తలుగా ఎదగాలన్నారు.విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాడు భర్త నేడు భార్య

## అమీనాబాద్‌లో దంపతుల రెండోసారి విజయం

**చెన్నారావుపేట డిసెంబర్ 22 ( ప్రజా జ్యోతి):**చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్ గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన వారు వరుసగా రెండోసారి వార్డు సభ్యులుగా ఎన్నికై తమ పట్టును నిరూపించుకున్నారు. గత ఎన్నికల్లో గ్రామంలోని 2వ వార్డు నుండి మురారి వంశీ వార్డు మెంబర్‌గా గెలుపొందగా, ప్రస్తుత ఎన్నికల్లో ఆయన సతీమణి మమత అదే వార్డు నుంచి బరిలోకి దిగి ఘనవిజయం సాధించారు.విజయం అనంతరం ఈ దంపతులు పత్రికా ముఖంగా మాట్లాడుతూ.. భావోద్వేగానికి లోనయ్యారు.మా కుటుంబంపై నమ్మకంతో వరుసగా రెండోసారి గెలిపించిన వార్డు ప్రజలందరికీ ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం. గతంలో వంశీ చేసిన అభివృద్ధి పనులే నేడు మమతను గెలిపించాయి. వార్డులోని పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించి, ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా మరింత కష్టపడి పనిచేస్తాం,అని హామీ ఇచ్చారు.\



# సర్పంచ్ గా హసీనాబాన్ అక్బర్ ఖాన్ ప్రమాణస్వీకారం

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ గ్రామ సర్పంచ్ గా హసీనాబాన్ అక్బర్ ఖాన్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులను సోమవారం రోజున డి ఎల్ పి ఓ,మల్లికార్జున్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర స్టేట్ ప్రమోషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు వారిని శాలువాతో సన్మానించారు. అనంతరం హసీనాబాన్ అక్బర్ ఖాన్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు మపై నమ్మకంతో మమల్ని ఓటు వేసి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూగ్రామ ప్రజలు ఇచ్చిన ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపించే విధంగా ముందుకు పోతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## ప్రజా దివాస్ ద్వారా వచ్చిన ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచార చేపట్టాలి

**జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబరు 22 (ప్రజా జ్యోతి):** ప్రజా దివాస్ ద్వారా వచ్చిన ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి ఎస్పీ పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మొత్తం 10 దరఖాస్తులను ఎస్పీ పరిశీలించి, సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రతి దరఖాస్తుపై సకాలంలో న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసాన్ని పెంపొందించేలా పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

## బత్రం తండా సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన గుగులోత్ స్వప్నవిజయ్

**రాయపర్తి, డిసెంబర్ 22 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తిమండలంలోని జేతురాం తండ నూతన సర్పంచ్ గా సోమవారం గుగులో త్ స్వప్నవిజయ్ నాయక్ పదవి బాధ్యతలు చేపట్టారు. ముందుగా గ్రామ పంచాయితీ కార్యదర్శి రాకేష్ సర్పంచ్ స్వప్న, ఉప సర్పంచ్ రవి నాయక్, వార్డు సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వప్నవిజయ్ మాట్లాడుతూ గ్రామాభివృద్దే తన లక్ష్యం అన్నారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని చెప్పారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకువస్తే తాను శక్తి వంచన లేకుండా కృషి చేసి తీరుస్తానని ఆమె అన్నారు. అధిక నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకుని వెళ్తానని విద్యుత్తు వైద్యం రహదారులు త్రాగునీరు పారిశుద్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని తన నమ్ముకున్న ప్రజలకు న్యాయం చేస్తానని ఆమె వాగ్దానం చేశారు.

## కిష్టాపురం గ్రామ ప్రజలకు సేవ చేసే అదృష్టం కలగడం నా పూర్వజన్మ సుకృతం

**నూతన గ్రామ సర్పంచ్ కొండం రంగారెడ్డి**



**రాయపర్తి, డిసెంబర్ 22 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లోని కిష్టాపురం గ్రామ ప్రజలకు సేవ చేసే భాగ్యం కలగడం తన పూర్వజన్మ సుకృతం అని నూతన ఏకగ్రీవ గ్రామ సర్పంచ్ కొండం రంగారెడ్డి అన్నారు. సోమవారం కృష్టాపురం గ్రామంలో గెలిచిన గ్రామపంచాయతీ పాలకవర్గానికి ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరికీ తాను రుణపడి ఉన్నానని పార్టీలకతీతంగా తనను ఏకగ్రీవంగా సర్పంచిగా ఎన్నుకోవడంతో పాటు పాలకవర్గాన్ని కూడా ఎన్నుకున్నందుకు తాను ఎల్లవేళలా రుణపడి ఉంటానని గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ప్రజల సుఖాలలో పాలుపంచుకుంటానని జిల్లాలోనే కిష్టాపురం గ్రామాన్ని అభివృద్ధిలో మేటిగా నిలుపుతానని ఆయన అన్నారు.

## గ్రామ పంచాయితీలకు కొత్త సర్పంచులు వార్డు సభ్యులు

**కొలువు తీరిన వేళ గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది**

**ర్యాలీలు బాన సంచాలు సంబరాలు**







**రాయపర్తి డిసెంబర్ 22 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని గ్రామాల పంచాయితీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా గ్రామపంచాయతీ పాలకవర్గాలకు ఎన్నికలను ఈ నెల 11న నిర్వహించారు కాగా మూడు విడతల్లో జిల్లాలో జరిగిన ఎన్నికల అనంతరం ఈనెల 20న జరగవలసిన ప్రమాణస్వీకారం ప్రభుత్వం నమస్తే నమస్తే 22 కు మార్చడం జరిగింది. కాగా సోమవారం మండలంలోని 40 గ్రామపంచాయతీలలో ప్రమాణస్వీకారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పండుగ కనిపించింది. నూతనంగా ఎన్నికైన సర్పంచులు వార్డు సభ్యులు ప్రమాణస్వీకారాలు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన సర్పంచ్ వార్డు సభ్యులు మాట్లాడుతూ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయబమని గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి జిల్లాకే మంచి పేరు ప్రతిష్టలు తీసుకువస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు వాటి సభ్యులు కార్యదర్శులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల నూతన పాలకవర్గాల ప్రమాణ స్వీకరణ మహోత్సవ

**హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**లింగాల గణపురం, డిసెంబర్, 22 (ప్రజా జ్యోతి):.** మండలంలోని నెల్లుట్ల గ్రామ సర్పంచిగా నర్సింగ రామకృష్ణ , బండ్లగూడెం గ్రామ సర్పంచ్ గా పో రెడ్డి సంతోషి, ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన సర్పంచులు ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అవినీతి అక్రమాలకు దూరంగా నీతి నిజాయితీతో పని చేసినప్పుడే ప్రజల మన్ననలు పొందగలుగుతారని సూచించారు. గ్రామ అభివృద్ధి విషయంలో నూతన సర్పంచులకు తోడుగా ఎమ్మెల్యేగా నేను, ఎంపీ కడియం కావ్య తో పాటు ప్రభుత్వం ఉంటుందని గ్రామాలలో నూతన సర్పంచులు అభివృద్ధి పనులు చేయడానికి ఇది మంచి అవకాశం అని తెలిపారు. ఎన్నికల సమయంలో చెప్పినట్టుగా ప్రతీ గ్రామానికి అభివృద్ధి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కొత్త సర్పంచులు గ్రామ సమస్యలను గుర్తించి వాటిని ప్రాధాన్యత క్రమంలో పనులు పూర్తి చేసి గ్రామంలో మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని మనం చేసిన పనులే మనల్ని కాపాడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి గుడి వంశీధర్ రెడ్డి, అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారం ముందే కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మధ్య గొడవ



**చెన్నారావుపేట డిసెంబర్ 22 ( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండల కేంద్రంలో నూతన సర్పంచ్ ప్రమాణస్వీకారానికి ముందే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకుల మధ్య గొడవ జరిగింది. సర్పంచ్ స్థానం బీఆర్ఎస్, ఉప సర్పంచ్ కాంగ్రెస్ కి దక్కగా, ప్రమాణస్వీకారానికి ముందే ఇరుపార్టీల నాయకులు ఒకరిపై మరొకరు దాడులకు దిగారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి సంబంధించిన పాటలు డీజేలో ఎందుకు వేస్తున్నారని కాంగ్రెస్ పార్టీకి చెందిన యువకుడు వనపర్తి శోభన్ అభ్యంతరం వ్యక్తం చేయడంతో బీఆర్ఎస్ నాయకులు పాటలు బంద్ చేశారు. అప్పటికే ఇరువురి మధ్య మాటా మాటా పెరిగి కాంగ్రెస్ యువకుడు శోభన్, బీఆర్ఎస్ వార్డు సభ్యులు రమేష్ ఒకరిపై మరొకరు స్టేజ్ దగ్గర వేసిన కుర్చీలతో కొట్టుకోవడంతో గాయలయ్యాయి. ఉద్రిక్తతల నడుమ ఎంపీడీవో వెంకట శివానంద్, సర్పంచ్ కంది శ్వేతతో పాటు బీఆర్ఎస్ బలపరిచి గెలుపొందిన ఐదుగురి వార్డు సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. కాగా దాడి ఘటనలో తమ పార్టీ కార్యకర్త శోభన్ తలకు దెబ్బతగిలిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. తమ వార్డు సభ్యులు రమేష్ కు గాయమైందని ప్రమాణస్వీకారం అనంతరం బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకుడిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# లోక్ అదాలత్ ద్వారా 4881కేసులు పరిష్కారం

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 22,(ప్రజా జ్యోతి):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని, ఆదివారం నిర్వహించిన లోక్ ద్వారా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 4881 కేసులు పరిష్కరించబడ్డాయని, సైబర్ క్రైమ్ కేసుల్లో 82 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేయాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు జారీ వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన మొత్తం కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు -700, ఈ పెట్టి కేసులు -1669, డ్రంకెన్ అండ్ డ్రైవ్ మరియు, మోటార్ వెహికల్ చట్టం కేసులు-2291, డిజాస్టర్ మేనేజ్మెంట్ కేసులు 61 పరిష్కారం కాగా, సైబర్ కేసులు 159 పరిష్కరించడం ద్వారా బాధితులకు సంబంధించి వివిధ బ్యాంక్ ఖాతాల్లో నిలుపుదల చేసిన 82,65,306/- రూపాయలు బాధితులకు అందజేశాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు వెలుబడించిందని తెలిపారు. అత్యధిక కేసులను పరిష్కరించిన విషయంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ 6వ స్థానంలో నిలవగా, ఎఫ్.ఐ.ఆర్ కేసుల్లో 4 స్థానం సాధించింది. రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బంది పోలీస్ కమిషనర్ అభినందించారు. అదేవిధంగా లోక్ అదాలత్ సద్వినియోగం సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయసేవాధికారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు.

# రఘునాథపల్లి గ్రామ సర్పంచ్ గా ఎడ్ల వెంకయ్య ప్రమాణ స్వీకారం



**జఫర్ ఘడ్, డిసెంబర్-22, (ప్రజాజ్యోతి):** జఫర్ ఘడ్ మండలం రఘునాథపల్లి గ్రామ పంచాయతీకి సంబంధించిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార ప్రక్రియ పూర్తయింది. గ్రామ సర్పంచ్గా ఎడ్ల వెంకయ్యను, ఉప సర్పంచ్గా మర్రి సుధీర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు .అలాగే గ్రామ పంచాయతీలోని రెండో వార్డు నుంచి పదో వార్డు వరకు వార్డు సభ్యులుగా రేణుక, మల్ల జ్యోతి, ఎడ్ల గణేష్, టేకుమట్ల రాము, తాటికాయల దివ్య, ఎడ్ల రామ్చంద్రు, సూత్రపు కంటి ఎల్లమ్మ, భోగం అరుణ, బొమ్మసాని రాజు, అన్నెపు సంతోష్ లు ప్రమాణ స్వీకారం చేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రజాప్రతినిధులు గ్రామ అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. గ్రామస్తులు వారిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పర్యాటక బ్రోచర్ ఆవిష్కరణజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆకుల శర్మ పర్యాటక బ్రోచర్ ఆవిష్కరించరు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపర్యాటక ప్రదేశాల సమాచారంపై పోటీలు నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. పర్యాటకశాఖ 100 ప్రదేశాలను వీకెండ్ డెస్టినేషన్ చేయడానికి ప్రోత్సాహికుల నుండి పర్యాటక ప్రాంతాలను పర్యాటక శాఖ వెబ్సైట్లో అప్లోడ్ చేయడానికి ఈ పోటీలను నిర్వహిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అద్భుతమైన పర్యాటక ప్రాంతాలను ప్రాచుర్యం కల్పించే విధంగా 100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ పేరుతో పోటీలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలోని పర్యాటక ప్రదేశం స్పష్టంగా కనిపించేలా మూడు ఫోటోలు, 60 సెకండ్ల వీడియో 100 పదాల్లో ప్రత్యేకతను వివరిస్తూ జనవరి 5లోగా గూగుల్ ఫామ్ లో సమర్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా పర్యాటక అధికారి రఘు తదితరులు పాల్గొన్నారు.

# వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ గా ప్రమాణ స్వీకారం చేసిన డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్




**నర్సంపేట డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట 20,21వ తేదీలలో విశాఖపట్నంలో జరిగిన 34వ ఇంటర్నేషనల్ వాకర్స్ కన్వెన్షన్ లో వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ గా డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది..డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ 2019వ సంవత్సరం నుండి నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా, వాకర్స్ ఇంటర్నేషనల్ లో బాధ్యుడిగా కొనసాగుతూ వాకర్స్ ఇంటర్నేషనల్ డిప్యూటీ గవర్నర్ గా, క్యాబినెట్ సెక్రటరీగా ఎన్నో ప్రజాయుత, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.. వారి యొక్క సేవలను గుర్తించిన వాకర్స్ ఇంటర్నేషనల్ వారు డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ని వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ గా ఎన్నుకోవడం జరిగింది..ఈ సందర్భంగా డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ గా ఎన్నిక కావడానికి కృషిచేసిన వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు డా,,రవిరాజు కి, వరంగల్ జిల్లా వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు దేశిని లక్ష్మీనారాయణ గౌడ్ కి, తడక కుమారస్వామి కి,ఎల్ల గౌడ్ కి,జంగా గోపాల్ రెడ్డిలి కి వాకర్స్ అసోసియేషన్ బాధ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ రాబోయే రోజులలో వాకర్స్ ఇంటర్నేషనల్ నుండి ఎన్నో ప్రజాయుత సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తానని, వాకర్స్ ఇంటర్నేషనల్ అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని తెలియజేశారు.

# నూతన సర్పంచులకు శుభాకాంక్షలు

## -తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యునైటెడ్ రాష్ట్ర కన్వీనర్ నాగన బోయిన శ్రీనివాస్ యాదవ్



**ఆత్మకూర్, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ సర్పంచులుగా, ఉపసర్పంచులుగా, వార్డు సభ్యులుగా గెలుపొందిన అభ్యర్థులకు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యునైటెడ్ రాష్ట్ర కన్వీనర్ నాగనబోయిన శ్రీనివాస్ యాదవ్ ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం గ్రామ పంచాయతీలలో నూతనంగా కొలువుదీరిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు భారత రాజ్యాంగ ఫలితంగా ప్రజలే పాలకులు, గ్రామ ప్రజల చేత గ్రామాల అభివృద్ధికి ప్రజాస్వామ్య పద్ధతిలో డాక్టర్ అంబేద్కర్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కు అనే ఆయుధం ద్వారా ఎన్నికైన పాలకులు సమాజ నిర్మాణం గ్రామాల అభివృద్ధికి ముడిపడి ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధి కోసం అందరి నిస్వార్థంగా కృషి చేయాలని కోరారు. ఓటమి పాలైన అభ్యర్థులు నిరాశ పడకుండా ఓటమిని గుణపాఠం గా తీసుకొని, నిరాశ పడకుండా పాజిటివ్ గా తీసుకొని అందరూ కలిసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# నన్ను నమ్మి ఓటేసిన ప్రతిఒక్కరికి నేను తోడుంటా

## వరదలొచ్చిన 24 గంటల్లోనే చర్యలు చేపట్టాం

## ఎమ్మెల్యే నాయిని



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 22,(ప్రజా జ్యోతి):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 47వ డివిజన్ ప్రాంతంలోని మోంథా తూఫాన్ బాదితులకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి క్రుశి, నెస్లే మరియు బాస్కోనెట్ వారి సౌజన్యంతో రేషన్ పంపిని కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రామానికి ముఖ్య అథిదిగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరైయ్యారు ఈ సందర్బంగ వారు మాట్లాడుతు గతంలో ఎన్ని సార్లు వరదలొచ్చిన పట్టించుకునే నాధుడే లేకుండె గత ప్రభుత్వంలో నాయకులు వచ్చి చూసి వెల్లిపోవడమే తప్పా పైస సహాయం చేసినోడు లేకుండె కాని ఈ సారి వరదలొచ్చిన 24 గంటల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రావడం పరిస్థితులను పరిశిలించడం జరిగింది. ఆ తర్వాతా నష్టపోయిన ప్రతి కుటుంబాని నెలకు సరిపడ రేషన్ ఇవ్వడం, కుటుంబానికి 15వేల రుపాయల చొప్పున పరిహారం ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా ఇవాలా కొన్ని కంపెనిలకు లెటర్ పెట్టి వాల్లతో మాట్లాడి ప్రత్యేక చోరవతో మీకు ఒక్కొక్కరికి పదిహేను వందల రూపాయల సరుకులు అందజెయ్యడం జరుగుతుంది.ఈ వరద నష్టం కట్టలు తెగిన చెరువుల వల్ల జరిగిందే తప్పా వేరె కాదు ఇకముందు ఇలాంటి నష్టం కూడా జరగకుండా చర్యలు చేపడుతున్నాం, నన్ను నమ్మి నాకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి నేను తోడుంటా అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్లు డివిజన్ ప్రెసిడేంట్లు, డివిజన్ ఇంచార్జులు,మహిళా నాయకులు, యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# నాడు కారోబార్ నేడు గ్రామ సర్పంచ్



**రాయపర్తి డిసెంబర్ 22 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని మొరిపిరాల గ్రామానికి చెందిన పెద్దగొని నాగరాజు అతనితో పాటు గ్రామ వార్డు సభ్యులు ప్రమాణస్వీకారాన్ని సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు.సందర్భంగాఆయనమాట్లాడుతూ నాడు గ్రామ పంచాయితీ కారోబార్ గా విధులు నిర్వహి0చానని నేడు అదే గ్రామపంచాయతీకి పార్టీలకు అతీతంగా గ్రామస్తులు తనను ప్రజలు ఏకగ్రీవ సర్పంచుగా ఎన్నుకూన్నారని నేడు గ్రామ సర్పంచ్ గా పదవీ బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. గ్రామాభివృద్ధి కోసం తన శాయశక్తుల కృషిచేసి. మురిపిరాల గ్రామాన్ని రంగాలలో అభివృద్ధి చేసి జిల్లాలోని మరుపురాల గ్రామపంచాయతీ ఆదర్శవంతంగా నిర్వహించారు ..ప్రజలు తనకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బెంగళూరులో అఖిల్ భారతీయ కోలి సమాజ్ ముదిరాజ్ (ఆర్) ఆధ్వర్యంలో జాతీయ కార్యవర్గ సమావేశాలు

**- తెలంగాణ నుండి పాల్గొన్న సోనబోయిన సతీష్ ముదిరాజ్**

**వరంగల్ సిటీ, డిసెంబర్ 22(ప్రజాజ్యోతి):** కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో అఖిల్ భారతీయ కోలి సమాజ్ ముదిరాజ్ (ఆర్) ఆధ్వర్యంలో ఈ నెల 20, 21వ తేదీల్లో ముదిరాజుల జాతీయ కార్యవర్గ సమావేశాలు ఘనంగా జరిగాయి. కర్ణాటక రాష్ట్ర అధ్యక్షుడు దత్తాత్రేయ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాలకు మల్కాజగిరి ఎంపీ, తెలంగాణ మాజీ మంత్రి ఈటెల రాజేందర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ జాతీయ కార్యవర్గ సమావేశాలకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి కోలి ముదిరాజ్ సంఘ నాయకులు, ప్రతినిధులు హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రముఖ ముదిరాజ్ అధ్యయన పరిశోధకులు సోనబోయిన సతీష్ ముదిరాజ్ హాజరై సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన తన ప్రసంగంలో కోలి సమాజం సింధు లోయ నాగరికత కాలం నాటి ప్రాచీన సమాజమని, కుల వ్యవస్థ పని ఆధారంగా ఏర్పడిందని వివరించారు. కోలిలు భారతదేశపు అసలు నివాసులని, నేడు వారు ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలలో చేర్చబడ్డారని తెలిపారు. చరిత్ర ప్రకారం గౌతమ బుద్ధుడు, చక్రవర్తి అశోకుడు, రాజు మాంధాత, రామాయణ కర్త ముని వాల్మీకి, సంత్ కబీర్, తానాజీ రావు మల్సురే, ఝల్కారీ బాయి వంటి మహానీయులు కోలి సమాజానికి చెందినవారని పేర్కొన్నారు. నేడు కోలిలు కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు విస్తరించి ఉండి, ప్రాంతీయ భాషల కారణంగా క్షత్రియ కోలి, కోలి రాజ్, కోలి రాజ్‌పుత్, కోలి సూర్యవంశీ, నాగర్ కోలి, కోలి మహాదేవ్, కోలి పటేల్, కోలి ఠాకూర్, మైన్ కోలి, కోయరి



మంధాత పటేల్ వంటి అనేక ఉపవర్గాలుగా గుర్తింపుపొందారని వివరించారు. అలాగే, తెలంగాణలో ముదిరాజుల జీవన విధానం, సామాజిక%-%ఆర్థిక పరిస్థితులు, విద్య, వృత్తి జీవనం మరియు భవిష్యత్ అభివృద్ధి దిశలపై ఆయన విపులంగా వివరించారు. ఈ సందర్భంగా చక్రవర్తి పెరుంబిడుగు ముత్తరైయర్%-××% (సువరన్ మారన్) స్మారకంగా విడుదల చేసిన స్మారక పోస్టల్ స్టాంప్ ప్రాధాన్యతను కూడా ప్రస్తావించారు. కడప జిల్లాలోని ఎరికల్ ముత్తరాజు ధనుంజయ రాజు వేయించినటువంటి కలమల్ల శాసనం తెలుగులో మొట్టమొదటి శాసనమని తెలియజేశారు. సమావేశం ముగింపు సందర్భంగా సంఘ నాయకులు సోనబోయిన సతీష్ ముదిరాజ్ ని శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు. ఈ జాతీయ కార్యవర్గ సమావేశం అఖిల భారతీయ కోలి%-%ముదిరాజ్ సమాజ ఐక్యతకు, భవిష్యత్ కార్యాచరణకు బలమైన పునాది వేసిందని నాయకులు అభిప్రాయపడ్డారు.

## కొడకండ్ల నూతన సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన దూలం మమత సతీష్

**ఆదరించిన కొడకండ్లను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**కొడకండ్ల, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** కొడకండ్ల నూతన సర్పంచుగా దూలం మమత సతీష్ గౌడ్ సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కొడకండ్ల గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై, పార్టీ బలపరిచిన అభ్యర్థిపై ఉంచిన విశ్వాసానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్‌గా బాధ్యతలు



స్వీకరించిన దూలం మమత సతీష్ గ్రామాభివృద్ధి దిశగా నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. సర్పంచ్ పదవి అధికారానికి కాదని, సేవకు సంబంధించినదని, గ్రామ ప్రజల సమస్యలను ప్రథమ ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కరించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. గ్రామంలో తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, విద్యా-వైద్య సదుపాయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. మహిళా సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన దూలం మమత సతీష్ మహిళలకు ఆదర్శంగా నిలిచి, మహిళా సాధికారతకు మరింత ఊతమివ్వాలని ఆకాంక్షించారు. అలాగే గ్రామంలో ఐక్యత, సమైక్యతతో ముందుకు సాగుతూ, పార్టీ భేదాలు పక్కనపెట్టి ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పాలన సాగించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికే కట్టుబడి ఉందని, గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. అనంతరం మధ్యాహ్న సమయంలో బిఆర్ఎస్ బలపరిచిన వార్డు సభ్యులు ఉపసర్పంచ్ ఎం.డి.షన్న ప్రమాణ స్వీకారాన్ని చేశారు. మండలం లోని అన్ని గ్రామాలలో సర్పంచులు ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## తప్పుడు కేసు నమోదు చేసినందుకు ఎసిపి, సిఐ, ఎస్సైల సస్పెన్షన్

**వరంగల్ సిటీ, డిసెంబర్ 22(ప్రజాజ్యోతి):** తప్పుడు కేసు నమోదు చేసిన ఘటనలో భాగంగా ఒక ఎసిపి, సిఐ, ఎస్సై లను సస్పెండ్ చేస్తూ డీజీపీ కీలక నిర్ణయం తీసుకున్నారు. వరంగల్ కమిషనరేట్ లో గతంలో వరంగల్ ఏసీపీ గా విధులు నిర్వహించిన నందిరాం నాయక్ తో పాటు ప్రస్తుతం సిసిఎస్ ఇన్స్ స్పెక్టర్ గా పనిచేస్తున్న తుమ్మ గోపి, ఎస్ఐ విఠల్ ను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర పోలీస్ డీజీపీ శివధర్ రెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. వీరు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేసే సమయంలో మట్టెవాడ పోలీస్ స్టేషన్ లో తప్పుడు కేసులు నమోదు చేసినట్లుగా ఫిర్యాదురావడం జరిగింది. ప్రాథమిక విచారణలో నిర్ధారణకు వచ్చిన అంశాల మేరకు సంబంధిత అధికారులు నిబంధనలకు విరుద్ధంగా



వ్యవహరించి, తప్పుడు కేసు నమోదు చేసినట్లు తేలింది. ఈ ఘటన పోలీసు శాఖ ప్రతిష్ఠకు భంగం కలిగించిందని డీజీపీ ఆదేశాల్లో పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపి అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా ఈ ముగ్గురు పోలీస్ అధికారులను సస్పెండ్ చేస్తూ డీజిపి ఉత్తర్వులు జారీ చేశారు.

## లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



**వరంగల్ సిటీ, డిసెంబర్ 22(ప్రజాజ్యోతి):** నగరంలోని రంగశాయిపేటలో గల లిటిల్ ఫ్లవర్ హై స్కూల్లో సోమవారం గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు వివిధ రకాలైన ఎగ్జిట్ లను ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్, సామాజికవేత్త, న్యాయవాది, లయన్ శేర్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే పిల్లలకి గణితం పట్ల ఆసక్తి పెరిగేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చాలా రకాలైన గణిత బోధనా పరికరాలు ప్రదర్శించడం జరిగింది. ఇందులో ప్రథమ బహుమతి సిహెచ్ రాహుల్ తేజ్ 9వ తరగతి విద్యార్థి, ద్వితీయ బహుమతి టి రాహుల్ తేజ్ 10వ తరగతి విద్యార్థి, తృతీయ బహుమతి ఏ హర్షన్ 6తరగతి విద్యార్థి, కన్సోలేషన్ బహుమతి పీ భవ్య కీర్తి 2వ తరగతి విద్యార్థి గెలుపొందారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శేర్ల రజిని, ఉపాధ్యాయులు సాయి కృష్ణ, సాలెహా, సుమలత, పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్‌ల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం..

**- ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు**

**పర్వతగిరి, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి)**



వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని పర్వతగిరి గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన చిదురు శంకర్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, అలాగే ఏనుగల్లు గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన తొర్రి పద్మ యాదవ్ మరియు వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రమాణస్వీకారం చేసిన సర్పంచులను, వార్డు సభ్యులను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ ల ప్రమాణ స్వీకరణాలతో గ్రామ పంచాయతీల సందడి

**టేకుమట్ల డిసెంబర్ 22 ప్రజాజ్యోతి న్యూస్**



టేకుమట్లమండలంలోని 25 గ్రామ పంచాయతీ లల్లో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ లు,ఉపసర్పంచ్ లు,వార్డ్ సభ్యులు, సోమవారం ప్రత్యేక అధికారుల తో ప్రమాణ స్వీకరణాలతో గ్రామ పంచాయతీలు సందడిగా మారాయి. ప్రత్యేక అధికారుల పాలన నుంచి నూతన పాలకవర్గం బాధ్యతలు స్వీకరించినారు.వివిధ గ్రామాలలోని సర్పంచులు మాట్లాడుతూ గ్రామ అభివ ృద్ధి కోసం పాటు పడతామన్నారు.గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యలపై నిరంతరం శ్రమిస్తామన్నారు. కులమతాల కు,పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందే విధంగా క ృషి చేస్తామన్నారు. మమ్ములను ఎన్నుకున్నందుకు గ్రామ ప్రజలకు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## పాలంపేట నూతన సర్పంచ్ ప్రమాణ స్వీకారం

**వెంకటాపూర్ డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి):**




ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామ నూతన సర్పంచ్ గా చల్లగొండ రాజు ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందగా సోమవారం ప్రత్యేక అధికారి పదవీ ప్రమాణ స్వీకారం చేపించారు. ఈ సందరరేగా సర్పంచ్ చల్లగొండ రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో గ్రామ సర్పంచ్ గా గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా క ృతజ్ఞతలు తెలిపారు.గ్రామ అభివ ృద్ధిలో ముందుండి గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి రేవతి,కారోబార్ రవి,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోపనపల్లి సర్పంచ్ ప్రమాణస్వీకారం..

**పర్వతగిరి,డిసెంబర్22(ప్రజాజ్యోతి):**



మండలంలోని గోపనపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్,వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి సోమవారం ప్రమాణ స్వీకారం చేయించారు.సర్పంచ్ నాంపల్లి విజయ-అశోక్ ఉపసర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు బాధ్యతలు స్వీకరించారు.అంతకు ముందు స్థానిక పోచమ్మ తల్లి దుడేలా మల్లికార్జునస్వామికి సర్పంచ్ విజయ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి తల్లి దీవెనలు పొందారు.ఈ సందరరేగా ఏర్పాటుచేసిన సమావేశంలో పలువురు గ్రామస్తులు, వార్డు సభ్యులు మాట్లాడారు.సర్పంచి విజయ మాట్లాడుతూ..గత కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివ ృద్ధి కార్యక్రమాలను గుర్తించి గెలిపించినందుకు క ృతజ్ఞతలు తెలిపారు.ఎన్నికల సందరరేగా చోటుచేసుకున్న చిన్న చిన్న కోపతాపాలను మనసులో పెట్టుకోకుండా గ్రామస్తులంతా కలిసి మెలిసి ఉండాలని కోరారు.నూతన పాలకవర్గానికి గ్రామస్తులు,బంధుమిత్రులు, పార్టీ కార్యకర్తలు,మాజీ ప్రజాప్రతినిధులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి) :**




రాష్ట్రంలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాదు నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కానారేన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ.లు, ఎ.ఈ.ఆర్.ఓ. లతో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక ద ృష్టి సారించాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ద ృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, పట్టణ ప్రాంతాలలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ రోజుకి 10 వేల చొప్పున చేస్తూ నిర్దిష్ట గడులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వచ్చే వారంలోగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో వ ృద్ధి నమోదు కావాలని, మ్యాపింగ్ ప్రక్రియతో పాటు ఓటర్ల జాబితాలో బ్లర్ ఫోటోగ్రాఫ్, స్మాల్ ఫోటోగ్రాఫ్, ఇంప్రాపర్ ఫోటోగ్రాఫ్ ల గుర్తింపు చేపట్టాలని, ఫారం 8 ద్వారా అసలైన ఫోటోగ్రాఫ్ సేకరించి నవీకరించాలని, ఈ ప్రక్రియ జనవరి, 2026 లోగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ వీడియో కానారేన్స్ లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ లు, ఆర్డీఓలు, తహసీల్దార్ లు పాల్గొన్నారు.

# అక్షయ పాత్ర సేవలు అనిర్వచనీయం

- **రాష్ట్ర దేవాదాయ అటవి పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ**
- **ఎనుమాముల ప్రాంతంలో అక్షయ పాత్ర సెంట్రల్ హబ్ లో అధునాతన యంత్రాలను ప్రారంభించిన మంత్రి**
- **ఆకలితో విద్యార్థులు చదువుకు దూరం కాకూడదన్న సంస్థ సేవలు భేష్**
- **దేశంలో 16 రాష్ట్రాలు 3 కేంద్రపాలిత ప్రాంతాల్లో అక్షయ పాత్ర సేవలు**






**వరంగల్ సిటీ, డిసెంబర్22(ప్రజాజ్యోతి):**

పేద విద్యార్థుల ఆకలి తీరుస్తున్న అక్షయ పాత్ర సేవలు అనిర్వచనీయం అని రాష్ట్ర దేవాదాయ అటవి పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అభిప్రాయపడ్డారు. నగర పరిధి 14వ డివిజన్ ఎనుమాముల ప్రాంతంలో ఇస్కాన్ అక్షయ పాత్ర ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమం (సిఎస్ఆర్) లో భాగం గా హెచ్డిబి సహకారంతో అధునాతనంగా ఏర్పాటు చేసిన వంటశాల యంత్రాలను సోమవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇస్కాన్ సేవా సంస్థ వారు ఎనుమాముల ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన కిచెన్ యంత్రాల ప్రారంభోత్సవానికి ఆహ్వానించడం జరిగిందని, ప్రపంచ వ్యాప్తంగా ఇస్కాన్ అంటే తెలియని వారు ఉండరని అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రతిష్ఠలు పొందిన ఆధ్యాత్మిక సామాజిక సేవా సంస్థ అని కృష్ణ చైతన్యాన్ని విశ్వ వ్యాప్తం చేయడానికి ఏర్పడిందని అన్నారు. అనేక విద్యా సంస్థలను సంస్థ నడుపుతుందని హరే కృష్ణ సంకీర్తన ఉచిత ప్రసాద వితరణ ఎంతో ప్రసిద్ధి చెందినదని, తెలుగు రాష్ట్రాల్లో వీరు నిర్మించిన ఆలయాలు ఎంతో ప్రతిష్ట పొందాయని అక్షయ పాత్ర ఫౌండేషన్ అనునది ఇస్కాన్ కు అనుబంధంగా పని చేస్తుందని ఈ సంస్థ బెంగుళూరు కేంద్రంగా ప్రారంభించబడి ఆకలి కారణంగా ఏ బిడ్డ చదువుకు దూరం కాకూడదు అనే ఉన్నత లక్ష్యంతో ప్రారంభించారని, నగరంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన పథకం (ఎం డి ఎం)లో భాగంగా నాణ్యమైన రుచికరమైన వేడి ఆహారాన్ని అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద మధ్యాహ్న భోజన పథకాన్ని నడుపుతున్న అతిపెద్ద సంస్థ ఇదేనని అన్నారు. కేంద్రీకృతంగా ఏర్పాటు చేయబడిన వంటశాలలో వండడం ద్వారా లక్షలాదిమంది పిల్లలకు భోజనాన్ని అందిస్తున్నారని, గంటలో 40 వేల చపాతీ లను తయారు చేసే యంత్ర సామాగ్రి వీరి వద్ద ఉందని ఆన్నారు. భారతదేశంలో 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాలలో ఉన్న 22 వేల ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు ప్రతిరోజు 20 లక్షల పైచిలుకు విద్యార్థులకు ఆహారాన్ని అందిస్తున్నారని తెలిపారు. భారత ప్రభుత్వం ఆయా రాష్ట్రాల సహకారంతో నడుస్తున్నాయని, ఒక సంఘటన లో వీధి కుక్కలు పిల్లలు ఆహారం కోసం కొట్లాడుకోవడం చూసి చలించిపోయి ఈ సంస్థకు అంకురార్పణ చేయడం జరిగిందని అన్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా అవసరార్థులకు ఆహారాన్ని అందించడంతోపాటు కృష్ణ భక్తిని పిల్లలలో నింపడానికి సంకల్పించడం వారి దార్శనికత కు నిదర్శనం అని హరే రామ హరే కృష్ణ అంటే తెలియని వారు ఉండరని అన్నారు. చాలామంది విదేశీయులు ఇక్కడికి వచ్చి సేవలు అందిస్తారని, ఈ ప్రాంతంలో కిచెన్ యంత్ర సామాగ్రి ఏర్పాటు కు సహకారం అందించిన హెచ్ డి బి యాజమాన్యాన్ని ఈ సందర్భం గా మంత్రి అభినందించారు. అక్షయ పాత్ర ఫౌండేషన్ వారు హైదరాబాద్ లో కిచెన్ ఏర్పాటుకు స్థలం అడిగిన నేపథ్యంలో 2 ఎకరాలు కేటాయించడం జరిగిందని ఇలాంటి మంచి కార్యక్రమాల కోసం ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని, ఇట్టి ఏర్పాటు కు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక శాసన సభ్యులు, మేయర్ కు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ సెంట్రలైజ్డ్ హైజినిక్ అధునాతన వంటశాలను ఏర్పాటుచేసి ఆహారాన్ని అందించేలా ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపారని పౌష్టికాహారంతో కూడిన ఆహారాన్ని ఇవ్వాలనే సంకల్పంతో కిచెన్ ను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని మిల్లెట్స్ తో పాటు పిల్లందరికి ఆహారాన్ని అందించడానికి శ్రీకారం చుట్టారని, అన్నపూర్ణ పథకం కింద నిరు పేద వర్గాలకు గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో స్థానిక శాసనసభ్యుల ఆదేశం మేరకు అన్నపూర్ణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని మార్కెట్ అవసరాల కోసం అనేకమంది పేద రైతులు వస్తుంటారని వారికి ఆహారాన్ని అందించాలని ఉద్దేశంతో ఈ ప్రాంతంలో రూ. 5 భోజనాన్ని అందించడానికి అన్నపూర్ణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని స్లం ప్రాంతాలు, రైల్వే స్టేషన్ లు బస్ స్టాండ్ లు కోర్టు ఆవరణ జడ్ పి కార్యాలయ ప్రాంతాల్లో అన్నపూర్ణ కేంద్రాలు ఏర్పాటు చేశామని మేయర్ తెలిపారు. వర్ధన్న పేట శాసన సభ్యులు కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అనే విధంగా అక్షయ ఫౌండేషన్ వారు పనిచేస్తున్నారని మంత్రి వర్యులు తెలిపినట్టు బలహీన వర్గాల ఆకలిని తీర్చడానికి ఆహారాన్ని అందించడం ఆహ్వానించదగ్గ పరిణామం అని సి ఎస్ ఆర్ ఫండ్ లో భాగంగా కిచెన్ ఏర్పాటు చేయడానికి హెచ్ డి బి సి నుండి నిధులు అందించడం జరిగిందని ఇందులో స్టెరిలైజ్డ్ యంత్రాలను ఉపయోగిస్తారని వంట ప్రక్రియ యావత్తు యంత్రాల ద్వారా జరుగుతుందని దీని వల్ల హైజీనిక్ కు అవకాశం ఉంటుందని మంత్రి ,తన యొక్క నియోజక వర్గాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పిల్లల కోసం ఆహారాన్ని ఇక్కడి నుండే సరఫరా చేస్తారని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు స్థలాన్ని కేటాయించడం జరిగిందని తెలిపారు.విఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య తదితరులు పాల్గొన్నారు.

